క్లుప్తంగా

డబుల్‌బెడ్రూం ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం అర్హులైన వారికి కేటాయించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ చరణ్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నిర్మించిన 100 ఇళ్లను అర్హులైన వారికి కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారు మీసేవా కేంద్రంలో సరైన ధృవపత్రాలతో వచ్చే నెల మార్చి 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

అంజన్న సన్నిధిలో భక్తుల సందడి

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవాదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ తదితరులు ఉన్నారు.

ఆస్తిపన్ను వెంటనే చెల్లించండి


పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ: మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున పట్టణ ప్రజలు ఆస్తి పన్నులను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ జానకీరాం సాగర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సకాలంలో పన్నులు చెల్లించపోతే ఆస్తులు జప్తు చేస్తామన్నారు. ఆస్తిపన్నుల వసూళ్లలో భాగంగా శనివారం రెవెన్యూ అధికారి అర్షద్, ఆర్‌ఐ రమేశ్‌లు పట్టణంలోని ఫతేనగర్, పిలిదిడ్డి, దాయర, అజంపురా వీధుల్లో ఆస్తిపన్నులు వసూలు చేశారు.

పెద్దమ్మ ఆలయంలో పూజలు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయం వద్ద శనివారం జరిగిన పూజల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండల జెడ్పీటీసీ బానాపురం కృష్ణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ శంకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బాబు, నాయకుడు తౌర్యానాయక్, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌కు చేరిన ప్రజాపోరు రథయాత్ర

మెదక్ మున్సిపాలిటీ: కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 1న విశాఖపట్నం నుంచి ప్రారంభమైన ప్రజాపోరు రథయాత్ర శనివారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈసందర్భంగా రథయాత్ర నిర్వాహకుడు జెర్రిపోతుల పరుశురాం మాట్లాడుతూ.. అగ్రవర్ణాల కుట్రతోనే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రణకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, రామస్వామి, మస్కూరి వెంకటి, స్వామి, సురేష్ పాల్గొన్నారు.

'బాడీవేర్ కెమెరా ధరించి తనిఖీ చేయండి'

మెదక్ మున్సిపాలిటీ: వాహనాల తనిఖీ సమయంలో పోలీసు సిబ్బంది బాడీవేర్ కెమెరా ధరించాలని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శనివారం పోలీసులు పట్టణంలో బాడీవేర్ కెమెరా ధరించి తనిఖీ నిర్వహించారు.

ఆటో డ్రైవర్ల శ్రమదానం

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం వెల్దుర్తి నుంచి మెదక్‌కు వెళ్లే ప్రధాన రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. బీటీ తేలి కంకర మయంగా మారిన దారిలో చాలా చోట్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాలు దెబ్బతినడమే కాకుండా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటోలు నడిపే డ్రైవర్‌లు శనివారం రోడ్డుపై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చివేశారు.

సస్యరక్షణలతో పంటలు భద్రం


పంటను పరిశీలిస్తున్న ఏఓ బాల్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతులు సరైన సస్యరక్షణ చర్యలు పాటిస్తే వరి పంటను కాపాడుకోవచ్చని మండల వ్యసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన చిలప్‌చెడ్ మండలంలోని అజ్జమర్రి, గౌతాపూర్ గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ భూపాల్, రైతులు మోలానా, నన్నే సాబ్, తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణే ధ్యేయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): బాలల పరిరక్షణే ధ్యేయంగా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పని చేస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోషిమాత అన్నారు. డల పరిధిలోని చిట్కుల్, జగ్గంపేట గ్రామాల్లో శనివారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, మాంతప్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాలల హక్కుల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదకర స్థితిలో ఉన్న బాలలను కాపాడటమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్య వివాహాలు, శిశు విక్రయాలు, బాలకార్మిక వ్యవస్థ, బాలబాలికలపై జరుగుతున్న హింస, పిల్లల అక్రమ రవాణా తదితర వాటిని జరగకుండా పరిరక్షణ కమిటీ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు యాదగిరి, తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు శ్యామల, షహనాజ్, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, మండల బీఆర్‌ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్.పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ధర్మారం గ్రామంలో శనివారం బాలల సంరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు అరికట్టడం, బడీడు పిల్లలను బడిల్లో చేర్పించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం, బాలల హక్కుల సంరక్షణకు తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.


వెల్దుర్తి(తూప్రాన్): బాలల సంరక్షణ కమిటీ కరదీపికను ప్రదర్శిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): బాలల పరిరక్షణ కోసం అందరూ పాటుపడాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష అన్నారు. శనివారం మండల పరిధిలోని రత్నపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వీసీపీసీ(విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటక్షన్ సెల్, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సాలమ్మ, ఎంపీటీసీ వాణి, ఐసీడీఎస్ కో ఆర్డినేటర్లు సరిత, శంకర్, అంగన్‌వాడీ టీచర్ నవీన తదితరులు ఉన్నారు.

రామాయంపేట(మెదక్): బాలల పరిరక్షణ కమిటీ సమావేశం శనివారం పట్టణంలోని 12వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగింది. మైనర్ బాలికలకు పెళ్లి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కమిటీ ప్రతినిధి బాలనర్సింలు, స్థానిక ఎస్‌ఐ- 2 రాంచంద్రం పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరాపు సౌభాగ్య, డేటా ఎంట్రీ ఆపరేటర్ కిరణ్ కుమార్, ఏఎన్‌ఎం రమాదేవి, ఆశ వర్కర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, సభ్యులు హాజరైనారు.


శివ్వంపేట(నర్సాపూర్): రత్నపూర్‌లో..


చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న సర్పంచ్ మాంతప్ప


రామాయంపేట(మెదక్): మాట్లాడుతున్న బాలనర్సింలు

మనోహరాబాద్(తూప్రాన్): బాలల పరిరక్షణకు అందరం కలిసి కట్టుగా పాటుపడదామని సర్పంచ్ ప్రభావతి అన్నారు. మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో బాలల పరిరక్షణకు, నూతన కమిటీల ఏర్పాటుకు గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పెంటన్న, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి స్వామిగౌడ్, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నర్సాపూర్ బల్దియా బడ్జెట్ ఆమోదం


మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్, చైర్మన్, కౌన్సిలర్లు

నర్సాపూర్: మున్సిపాలిటీ బడ్జెట్‌ను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అధ్యక్షతన మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ హాజరై బడ్జెట్‌ను ఆమోదించారు. కాగా 2023- 24 సంవత్సరానికి గాను రూ.20 కోట్ల 77లక్షల 56వేల అంచనా ఆదాయమని ఆయన చెప్పారు. కాగా రూ. 20 కోట్ల 73లక్షల 40వేల అంచనా వ్యయమని ఆయన వివరించారు. కాగా ఆదాయ వ్యయాల వివరాలను అకౌంటెంట్ పద్దుల వారీగా చదివి వినిపించగా, కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్, వైస్ చైర్మన్ నయిమోద్దీన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి మల్లన్న ఆలయ వార్షికోత్సవాలు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలోని కేతకీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయ 7వ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం సభ్యులు శనివారం తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

నర్సాపూర్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఎంఈఓ బుచ్యానాయక్ అన్నారు. శనివారం నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాల్లోని ఉన్నత పాఠశాలల హెడ్మాష్టర్లతో జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమావేశానికి ఎంఈఓ హాజరై మాట్లాడుతూ... పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అన్ని పాఠశాలల హెడ్మాష్టర్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారని చెప్పారు. వార్షిక పరీక్షల కోసం యాక్షన్ ప్లాన్ తయారు చేసి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వివరించారు. అన్ని పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అందుకనుగుణంగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి చర్చించాలని సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థుల ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాకమిటీ చైర్మన్ రతన్‌లాల్ అన్నారు. శనివారం మండలంలోని రామాయపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఎంసీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ విద్యార్థిపై దృష్టి సారించాలని తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు. హెచ్‌ఎం రాణి, ఉపాధ్యాయులు ఉపేందర్, సుకన్య తదితరులున్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

పెద్దశంకరంపేట(మెదక్): పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని కొత్తపేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుమంగళ అన్నారు. శనివారం పాఠశాలలో తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, ఎఫ్‌ఎల్‌ఎన్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పెంచడం తదితర పనులు చేపడుతున్నామన్నారు. విద్యార్థులను తప్పకుండా పాఠశాలలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ నారాయణ, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఎస్‌ఎంలు లలిత, స్వరూప పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేపీ నాయకులు శనివారం అందజేశారు. చేగుంటకు చెందిన శ్రీశైలంకు రూ.60 వేలు, రెడ్డిపల్లికి చెందిన సులోచనకు రూ.12 వేలు, ఇంబ్రహీంపూర్‌కు చెందిన రాంరెడ్డికి రూ.36 వేలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశామని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్‌చందర్, హరిశంకర్, మైలారం శివ, సాయిరాజ్, సాయి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి పనులపై గ్రామసభ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికిలో శనివారం సర్పంచ్ సాయిలు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులను చర్చించారు. గ్రామంలో మురికి కాలువ పనులు చేపట్టాలన్నారు. ఆర్థిక సంవత్సరం గ్రా మపంచాయతీ అభివృద్ధి నిధులు కేటాయింపుపై సమీక్ష చేశారు. కార్యదర్శి సౌజన్య, ఉపసర్పంచ్ మానిక్యరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

జీవాలకు వైద్యం

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జీవాలకు లంపీస్కిన్ నివారణ టీకాలను శనివారం వేశారు. సర్పంచ్ రాములు ముఖ్య అతిథిగా హాజరై టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో వెటిర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ, గోపాలమిత్ర ప్రశాంత్, ప్రభుదాస్, రైతులు పాల్గొన్నారు.

పెన్నుల అందజేత

చేగుంట(తూప్రాన్): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో పెన్నులను అందించారు. రెడ్డిపల్లి, చేగుంట కస్తూర్బా పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సేవా ప్రముఖ్ ప్రభాకర్, హెచ్‌ఎంలు విజయ, కల్యాణి, ఉపాధ్యాయ బృందం వీహెచ్‌పీ మండల ప్రముఖ్ సురేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

రామాయంపేట(మెదక్): మండలంలోని దంతేపల్లిలో సీసీరోడ్డు పనులను శనివారం సర్పంచ్ సురేశ్ నాయక్, ఉప సర్పంచ్ హన్మంతరావు ప్రారంభించారు. ఉపాధి హామీ నిధులకు సంబంధించి మంజూరైన రూ. 20 లక్షలతో రోడ్డు పనులు ప్రారంభినట్లు సర్పంచ్ తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల భిక్షాటన

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో శనివారం గ్రామ పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో వారు తమ కుటుంబాలతో అర్ధాకలితో ఉంటున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి వాపోయారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా.. సమస్య పరిష్కారం కాలేదని కార్మికులు పేర్కొన్నారు. ఆందోళనలో కారోబార్ కొండల్‌రెడ్డి, కార్మికులు రాములు, రవి, మైసయ్య, ఇందిర, శ్యామల, లక్ష్మి, ఎల్లవ్వ, కుమార్, నాగవ్వ, ఏసు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికులు గ్రామంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో మల్లేశం, కిష్టయ్య, భాగయ్య, శేఖర్, చంద్రమ్మ, సత్యం, యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్లలో భిక్షాటన చేస్తున్న కార్మికులు

'ప్రభుత్వ భూమికి హద్దులు చూపాలి'


మాట్లాడుతున్న లింగారెడ్డిపేట గ్రామస్తులు

మనోహరాబాద్(తూప్రాన్): అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి, హద్దులు చేపట్టాలని లింగారెడ్డిపేట గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం మండలంలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో నూతనంగా ప్రైవేట్ వెంచర్ ఏర్పాటు చేస్తుండగా, అందులో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ప్రభుత్వ భూమికి సర్వే చేపట్టి హద్దులు వేయాలన్నారు. కాగా వేంచర్ వాళ్ల భూమిని కబ్జా చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు పెంటాగౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

కొల్చారం(నర్సాపూర్): క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీర దారుఢ్యత ఏర్పడుతుందని ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని రంగంపేట గ్రామ శివారులో పైతర, కోనాపూర్, తుక్కాపూర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రికా టౌన్లేట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌ను ఎస్‌ఐ ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు. మూడు గ్రామాల నుంచి మొత్తం పది జట్లు నాలుగు రోజుల పాటు ఈ క్రికెట్ లీగ్ పోటీల్లో తలపడుతాయి. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడు టోర్నీ నిర్వాహకుడు సంతోష్‌రావు, మరో నిర్వాహకుడు రవితేజ రెడ్డి , రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేశం, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సంతోష, రమేష్, మాధవి, పైతర ఎంపీటీసీ ఎల్లయ్య, యువజన నాయకులు ఆంజనేయులు, శ్రీశైలం, ఎల్లేశం, పశుపతి, క్రీడాకారులు పాల్గొన్నారు.


క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్

బీజేపీతోనే ప్రజలకు మేలు


చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్


నర్సాపూర్‌రూరల్: చిన్నచింతకుంటలో..

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. పీఎం కిసాన్ పథకంలో భాగంగా మరో రెండు వేలు పెంచి రైతులు లబ్ధిచేసిన పీఎం మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చిలప్‌చెడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు దశరథ్, రవిగౌడ్, వెల్మకన్నె సర్పంచ్ రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేష్, శక్తి కేంద్రం సహ ఇన్‌చార్జ్ కృష్ణ, నాయకులు రాఘవేందర్, రాజు, ఈశ్వర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌రూరల్: మండల చిన్నచింతకుంట గ్రామంలో ప్రజా గోసా బీజేపీ భరోసా శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నాగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ మండల్ బీజేవైఎం అధ్యక్షుడు అనిల్, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, రాజు, నవీన్, నాయకులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): సీఎం కేసీఆర్ విధానాలతో రాష్ట్రంలో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మెదక్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. శనివారం పొడిచన్‌పల్లిలో జరిగిన బీజేపి కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో లేరని చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంతోష్‌చారి , జిల్లా నాయకులు నారాయణ, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మోహన్‌రావు, భూత్ కమిటీ అధ్యక్షులు కిషన్‌గౌడ్, అనిల్, కృష్ణ, నవీన్‌రెడ్డి, రవి, అనిల్, మధురెడ్డి, అరుణ్ రెడ్డి, వెంకట్, రాకేష్, శ్రీధర్, నారాయణ పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యపరీక్షలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు వైద్యసిబ్బంది వైద్యచికిత్సలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఏఎన్‌ఎం ప్రవీణ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే లబ్ధిదారులకు చికిత్సలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి రోగనిరోధక టీకాలు వేశారు. ప్రతీరోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ లబ్ధిదారులు పాల్గొన్నారు. మండలంలోని జాజితండా ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ సునీత ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం లక్ష్మి మాట్లాడుతూ.. రక్తహీనత నివారించేందుకు ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పాలు, కోడిగుడ్డు ఒక్కపూట పూర్తిస్థాయి భోజనం సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.


అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం చేస్తున్న దృశ్యం

సంక్షిప్త వార్తలు

◆ కృష్ణానంద్ మహారాజ్‌కు ఘన స్వాగతం



నర్సాపూర్ రూరల్: శ్రీ కృష్ణానంద్ మహారాజ్‌కు భక్తులు శనివారం ఘన స్వాగతం పలికారు. నర్సాపూర్ నుంచి చిప్పల్‌తుర్తిలోని సద్గురు దామ ఆశ్రమం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు చిప్పల్ తుర్తిలోని సద్గురు దామంలో నిర్వహించే హవన్‌పుజన్, బ్రహ్మదీక్ష, శ్రీరామ్ కథ సద్గురు అమృతవాణి పూజల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో తెలంగాణ సద్గురు దామ ఆశ్రమ భక్తుడు చత్రునాయక్, చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి, చిప్పల్‌తుర్తి, జక్కపల్లి సర్పంచ్‌లు శ్యామల, వెంకటలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

◆ విరాళం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలోని శ్రీరాయగిరి వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి శనివారం భక్తులు విరాళం అందజేశారు. మండలంలోని కంచన్‌పల్లి గ్రామానికి చెందిన శ్రావ్య శ్రీకాంత్‌రావు రూ. 50,011, కంచన్‌పల్లికి చెందిన కాచారం వెంకట్‌రావు రూ. 20వేలతో పాటు స్వామివారికి వెండితో పాదాలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, గ్రామ ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, రెడ్డి నర్సింలు, విఠల్, వార్డుసభ్యులు రమణ, భూషణం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


చేగుంట(తూప్రాన్): ఉపాధ్యాయులతో విద్యార్థులు

చేగుంట(తూప్రాన్): మండల పరిధిలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా కింది తరగతులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎం సురేష్, ఉపాధ్యాయులు ప్రియదర్శిని, అమరేశ్వరీ, సంతోషిమాతలు పర్యవేక్షించారు.

రామాయంపేట(మెదక్): స్థానిక మంజీరా విద్యాలయంలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. జిల్లా విద్యాధికారిగా సాయిచంద్ర, పాఠశాల హెచ్‌ఎంగా హరిణి, ఎంఈఓగా మధులిక, బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్‌కుమార్, కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి, రాంరెడ్డి, జయప్రకాశ్, భవానీ, సుధాకర్, శ్రీనివాస్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం నసిరొద్దీన్ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఖదీర్, ఈసాక్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రామాయంపేట మంజీరా విద్యాలయంలో...

టేక్మాల్(మెదక్): మండలంలోని పల్వంచ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, స్కూల్ చైర్మన్ విఠల్, పాఠశాల హెచ్‌ఎం చైతన్య, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, సత్యం, శ్వేత తదితరులు పాల్గొన్నారు.